# చతుర కతలు

# కలియుగ కృష్ణుడు

నేను గిరి రెస్టారెంట్‌కి కాఫీ తాగడానికి వెళ్ళే సరికి అక్కడ అన్‌ఎక్స్పెక్టెడ్‌గా శశి కనిపించింది .
శశి గిరి గాళ్ ఫ్రెండ్ . వాళ్ళిద్దరి మధ్య సంవత్సరం నుండి ప్రేమ కొనసాగుతోంది .
మమ్మల్ని చూడగానే ముఖం విప్పార్చుకుని ఎగిరి గంతేసినంత పనిచేసి తను కూర్చున్న టేబుల్ దగ్గరికి మమ్మల్ని ఇన్వైట్ చేసింది.
మేము వెళ్ళి జాయిన్ అయ్యాం.
స్నాక్స్ తినడం టీ తాగడం పూర్తయ్యి మేము పిచ్చాపాటి మాట్లాడుకుంటుండగా అప్పుడే అటుగా వచ్చిన జగన్ గిరిని పర్సనల్‌గా మాట్లాడడానికి దూరంగా తీసుకెళ్ళాడు. జగన్ గిరికి కజిన్ అవుతాడు.
గిరి అలావెళుతూ టేబుల్ మీద పెట్టిన సెల్‌ఫోన్ తీసుకెళ్ళడం మర్చిపోయాడు. అదే అదనుగా శశి ఆ ఫోన్ అందుకుని "ఇందులో నేనుగాక ఇంకెంతమంది గాళ్‌ఫ్రెండ్స్ వున్నారో చూస్తాను" అని స్టోర్డ్ నెంబర్లు చూడసాగింది.
నా గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టయింది, ఎందుకంటే గిరి సాక్షాత్తు ఆ శ్రీకృష్ణ పరమాత్ముడే! వాడి కెంతమంది గాళ్‌ఫ్రెండ్సో! ఇవాళతో వాడి పని అయిపోతుంది.తర్వాత నేను చూడవలసింది వీళ్ళిద్దరి మహాయుద్ధమే!
"అబ్బో ఏంటో అనుకున్నాను మీ ఫ్రెండ్ ప్రవరాఖ్యుడే! ఒక్క ఆడపిల్ల పేరు కూడా లేదు ఇందులో" అంది నవ్వుతూ.
నాకు ఆశ్చర్యం.. మహాశ్చర్యం..అమితాశ్చర్యం.
గిరి గాడు వచ్చాక మేము 'అల్విదా' చెప్పుకుని ఇళ్ళకి బయల్దేరాము. దారి మధ్యలో హొటల్లో జరిగింది చెప్పి..అదెలా సాధ్యమైందని అడిగా..
దానికి వాడు నవ్వుతూ "ఆడపిల్లలందరూ అందులోనే వున్నారు కాకపోతే మగపేర్లతో అంటే మల్లిక..మల్లిక్..రోహిణి..రోహణ్..అలాగన్నమాట నా అదృష్టమేమిటంటే శశికి సెల్ లేకపోవడం..వుండి వుంటే మగ పేరుతో వున్న తన పేరుని గుర్తించలేక తనపేరు లేనందుకు నన్ను నిలదీసేది" నవ్వుతూ కన్నుగీటాడు.
అందుకే వాడు గోపికాలోలుడు..కలియుగ కృష్ణుడు.

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు

"ఈ కథ నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"

చిరునామా:
ప్లాట్ నం:B-40
రోడ్ నం:4
జె జె నగర్
సైనిక్ పురిపోస్ట్

సికింద్రాబాద్
500 094
సెల్: 9393981918